# యెషయా 39వ అధ్యాయము

ఆ కాలమందు బబులోనురాజును బలదాను కుమారుడైన మెరోదక్బలదాను హిజ్కియా రోగియై బాగుపడిన సంగతి విని పత్రికలను కానుకను అతని యొద్దకు పంపగా

2 హిజ్కియా దూతలు వచ్చిన మాట విని వారిని లోపలికి రప్పించి, తన యింటనేమి రాజ్యమందేమి కలిగిన సమస్తవస్తువులలో దేనిని మరుగు చేయక తన పదార్థములు గల కొట్టును వెండి బంగారములను గంధవర్గములను పరిమళ తైలమును ఆయుధశాలను తన పదార్థములలో నున్న సమస్తమును వారికి చూపించెను.

3 పిమ్మట ప్రవక్తయైన యెషయా రాజైన హిజ్కియాయొద్దకు వచ్చి – ఆ మనుష్యులు ఏమనిరి? నీయొద్దకు ఎక్కడనుండి వచ్చిరి? అని యడుగగా హిజ్కియా–బబులోనను దూరదేశమునుండి వారు వచ్చియున్నారని చెప్పెను.

4 నీ యింట వారేమేమి చూచిరని అతడడుగగా హిజ్కియా– నా పదార్థములలో దేనిని మరుగజేయక నా యింటనున్న సమస్తమును నేను వారికి చూపించియున్నాననెను.

5 అంతట యెషయా హిజ్కియాతో నిట్లనెను– యెహోవా సెలవిచ్చు మాట వినుము

6 – రాబోవు దినములలో ఏమియు మిగులకుండ నీ యింటనున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమకూర్చి దాచిపెట్టినది అంతయును బబులోను పట్టణమునకు ఎత్తికొని పోవుదురని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

7 మరియు నీ గర్భమందు పుట్టిన నీ పుత్రసంతును బబులోనురాజు నగరునందు నపుంసకులగా చేయుటకై వారు తీసికొనిపోవుదురు.

8 అందుకు హిజ్కియా – నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞ చొప్పున జరుగుట మేలే; నా దినములలో సమాధాన సత్యములు కలుగునుగాక అని యెషయాతో అనెను.

# Isaiah 39

1 At that time Merodachbaladan, the son of Baladan, king of Babylon, sent letters and a present to Hezekiah: for he had heard that he had been sick, and was recovered.

2 And Hezekiah was glad of them, and shewed them the house of his precious things, the silver, and the gold, and the spices, and the precious ointment, and all the house of his armour, and all that was found in his treasures: there was nothing in his house, nor in all his dominion, that Hezekiah shewed them not.

3 Then came Isaiah the prophet unto king Hezekiah, and said unto him, What said these men? and from whence came they unto thee? And Hezekiah said, They are come from a far country unto me, even from Babylon.

4 Then said he, What have they seen in thine house? And Hezekiah answered, All that is in mine house have they seen: there is nothing among my treasures that I have not shewed them.

5Then said Isaiah to Hezekiah, Hear the word of the LORD of hosts:

6Behold, the days come, that all that is in thine house, and that which thy fathers have laid up in store
until this day, shall be carried to Babylon: nothing shall be left, saith the LORD.

7And of thy sons that shall issue from thee, which thou shalt beget, shall they take away; and they
shall be eunuchs in the palace of the king of Babylon.

8Then said Hezekiah to Isaiah, Good is the word of the LORD which thou hast spoken. He said
moreover, For there shall be peace and truth in my days.